.... నిపుణ పేజీల్లో ....
- భూమి ఉపరితలంపై కలుషిత నీటిశాతం?
- పార్లమెంటులో జీరో అవర్ కాలపరిమితి ఎంత?
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదటి అసెంబ్లీ స్పీకర్?
- అంబేద్కర్‌ను ఆధునిక మనువుగా పేర్కొన్నవారు?
- టిబెటన్లు 'సాంగ్‌పో' నదిగా దేనిని పిలుస్తారు?

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

- ఆదివారం నుంచి సీయూఈటీ-యూజీ కీ
- ఈనెల 13న చంద్రయాన్-3 ప్రయోగం
- లాలూ కుటుంబంపై సీబీఐ రెండో చార్జిషీట్
- రాష్ట్రంలో అతిపెద్ద వార్ మెమోరియల్
- ఆరో రోజు రైతుబంధు 226.23 కోట్లు

.... లోపలి పేజీల్లో

మంగళవారం TUESDAY 4.7.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+16/12 Pages: 12+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 9 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

మంగళవారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-55. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 1-38 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ పగలు 8-25 వరకు, తదుపరి ఉత్తరాషాఢ తెల్లవారుజామున 5-39 వరకు. వర్జ్యం: పగలు 3-30 నుంచి సాయంత్రం 4-55 వరకు. రాహుకాలం: పగలు 3-37 నుంచి సాయంత్రం 5-15 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-24 నుంచి ఉదయం 9-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 11-58 వరకు. అమృతకాలం: రాత్రి 11-59 నుంచి రాత్రి 1-24 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



సోమవారం లక్ష్మీ పంప్‌హౌస్ నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

## కాళేశ్వరం పంపుల
# జల గర్జన

**లక్ష్మీబరాజ్ నుంచి ఎత్తిపోతలు ప్రారంభం**

*అవాకులు చెవాకులు పేలిన నోళ్లన్నీ మూతపడేలా కాళేశ్వరం పంపులు జలగర్జన చేశాయి. దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశముందన్న హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణకు కాళేశ్వరం అవసరమేమిటో తెలియజెప్పేలా సోమవారం నుంచి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. కాళేశ్వర జలాలతో జలాశయాలన్నింటినీ నింపాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారులు అన్ని పంపులనూ ఆన్ చేశారు. లక్ష్మీబరాజ్ నుంచి 8 వేల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు.*

- **4 పంపులతో 8వేల క్యూసెక్కుల లిఫ్టింగ్**
- **మిడ్ మానేరుకు, ఎస్సారెస్పీకి తరలింపు**
- **ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో సాగుకు ఇబ్బంది లేకుండా చర్యలు**
- **ప్రాణహితకు పెరుగుతున్న వరద**

**నేడు, రేపు రాష్ట్రంలో భారీ వర్షాలు**

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. సాగు, తాగు నీటికి ఇబ్బంది లేకుండా వెంటనే జలాల తరలింపును చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడంతో ఆ మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. రామగుండం ఈఎన్సీ నల్లా › 4వ పేజీలో

**రేవంత్ అక్కసు**

నిన్న ధరణిపై, నేడు కాళేశ్వరంపై విషం

రైతుల కీడు కోరుతున్న పీసీసీ అధ్యక్షుడు › 8



సోమవారం హైదరాబాద్ వచ్చిన సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, తలసాని, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఐడీసీ చైర్మన్ వేణుగోపాలాచారి

# బీజేపీని ఓడిద్దాం

- మీ అనుభవం మాలాంటి పార్టీలకు అవసరం
- బీఆర్‌ఎస్ భాగస్వామ్యం లేని పోరాటం అర్థరహితం
- సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించిన ఎస్పీ చీఫ్ అఖిలేశ్
- ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమావేశం
- బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఏకంకావాలని పిలుపు
- ఇరువురు నేతల భేటీకి జాతీయస్థాయి ప్రాధాన్యం

హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): కేంద్రంలోని బీజేపీని గద్దె దించడమే తమ లక్ష్యమని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ స్పష్టంచేశారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. సోమవారం బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యేందుకు అఖిలేశ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా బేగంపేటలోని విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ హితం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కేంద్రంలోని బీజేపీని గద్దె దించాలని అన్ని పార్టీలు ఎదురు చూస్తున్నాయని చెప్పారు. ఈ పోరాటంలో సీఎం కేసీఆర్ వంటి సీనియర్ నేతల అనుభవం అవసరమని, అందుకే తాను హైదరాబాద్‌కు › 4వ పేజీలో

### నీట్ యూజీ రాష్ట్ర అభ్యర్థుల జాబితా విడుదల › 11

యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు త్వరలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ!

### పీఎం శ్రీ పథకానికి కేంద్రం తూట్లు

- 44% స్కూళ్లకే అనుమతులు
- 14 వేల పాఠశాలలకు సౌకర్యాలంటూ ప్రచారం
- 27 వేల కోట్లు ఖర్చని బాకా
- ఈ ఏడాది ఆరు వేల బడులు మాత్రమే ఎంపిక › 4

### మాడల్ స్కూల్ టీచర్ల బదిలీలు

- షెడ్యూల్ విడుదల
- పదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత స్థానచలనం › 11
- 29న ముగియనున్న ప్రక్రియ
- ఉపాధ్యాయ సంఘాల హర్షం



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జీవిత సాఫల్య పురస్కారాన్ని డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి అందజేస్తున్న మంత్రి కేటీఆర్

# ఏఐ క్యాపిటల్ హైదరాబాద్

- అద్భుత నాయకత్వం, అనుకూల వాతావరణం
- కేటీఆర్ లాంటి వ్యక్తులను ఎక్కడా చూడలేదు
- ఐఈఎస్ఏ అధ్యక్షుడు, సీఈవో కే కృష్ణమూర్తి

**భారత్‌లో తెలంగాణ ఒక కాంతి పుంజం**

- ఎఫ్‌టీసీసీఐ అవార్డు కమిటీ చైర్మన్ లుహరుక

**దేశ టెకీల్లో 40% తెలంగాణ నుంచే..**

- లైఫ్ సైన్సెస్‌లో రాష్ట్రం నంబర్ వన్: కేటీఆర్

› 5



*ఐటీ రంగం అభివృద్ధిపై ఇంతటిస్థాయిలో దృష్టి సారించిన మంత్రి కేటీఆర్, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్ లాంటి వారిని దేశంలో మరోచోట చూడలేదు. మౌలిక వసతుల కల్పన, గ్లోబల్ కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వ చొరవ.. ఇవన్నీ హైదరాబాద్‌ను ముందుకు తీసుకెళ్తున్నాయి.*

**-ఐఈఎస్ఏ అధ్యక్షుడు కే కృష్ణమూర్తి**

## ఉమ్మడి పాలనకన్నా ఇప్పుడే బాగుంది

- **తెలంగాణ అభివృద్ధిలో స్పష్టమైన తేడా**
- **అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన**

**ఏపీ సంక్షేమశాఖ మంత్రి నాగార్జున**



హైదరాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించిందని ఏపీ సంక్షేమశాఖ మంత్రి నాగార్జున కొనియాడారు. రాష్ట్రంలో మార్పు స్పష్టంగా కనిపిస్తున్నదని, ఉమ్మడి రాష్ట్రంలో అప్పటికి ఇప్పటికి చాలా తేడా ఉన్నదని కితాబిచ్చారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఇతర దళిత సంఘాల నేతలతో కలిసి ఆయన పీవీ మార్గ్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహ ఆవరణలోని మ్యూజియం, థియేటర్లను పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహ చిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడుతూ.. 125 అడుగుల › 5వ పేజీలో



నిమ్స్‌లో సోమవారం ప్రారంభించిన రోబోటిక్ సర్జరీ సిస్టమ్‌ను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# కార్పొరేట్‌తో నిమ్స్ పోటీ

- దేశంలోనే అతిపెద్ద డయాలసిస్ సెంటర్ ఇక్కడే
- అభివృద్ధిలో దవాఖాన దూసుకుపోతున్నది
- కొత్త వైద్య పరికరాలకు రూ.154 కోట్ల గ్రాంట్
- రాష్ట్ర ప్రభుత్వ కమిట్‌మెంట్‌కు నిదర్శనమిది
- 4 వేల పడకలతో అతిపెద్ద హాస్పిటల్‌గా నిమ్స్
- ఇంత అభివృద్ధి ఉన్నా కొందరికి కనిపిస్తలేదు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు


**రూ.48 కోట్ల రోబోటిక్ యంత్రాలు ప్రారంభం**

*ప్రభుత్వం వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదన్నట్టు రాజ్యాంగ పదవుల్లో ఉన్నవాళ్లు మాట్లాడుతున్నరు. వారికి నిమ్స్ ఎంత బలోపేతమైందో తెలుసు. లేకపోతే ఇతర రాష్ట్రాల వైద్య విద్యార్థులు ఇక్కడికి వచ్చి ఎందుకు చేరుతరు. కొందరు కండ్లు ఉండీ చూడలేరు. సగం జ్ఞానంతో కామెంట్లు చేస్తున్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్న. ప్రభుత్వానికి కమిట్‌మెంట్ లేకుంటే ఇంత ఖరీదైన రోబో ఎందుకు తెస్తుంది.*

**-వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 3 (నమస్తే తెలంగాణ): కార్పొరేట్ హాస్పిటల్స్‌తో నిమ్స్ దవాఖాన పోటీ పడుతున్నదని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కరోనా, అవయవాల మార్పిడి.. ఇలా ఏ రంగం తీసుకొన్నా నిమ్స్ దూసుకుపోతున్నదని చెప్పారు. సోమవారం నిమ్స్ దవాఖానలో రూ.48 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేసిన రోబోటిక్ సర్జరీ, ఇతర విభాగాల యంత్రాలను ఆయన ప్రారంభించారు. యంత్రాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్జరీ గౌను ధరించి రోబో యంత్రంపై కూర్చొని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. డావెన్సీ ఎక్స్‌ఐ రోబోను రూ.32 కోట్లతో కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఈ ఫోర్త్ జనరేషన్ రోబో దేశంలోని ప్రభుత్వ రంగ దవాఖానల్లో తొలిసారిగా మన నిమ్స్‌లోనే రావటం సంతోషకరమని వెల్లడించారు. రూ.10 కోట్లతో 150 డయాలసిస్ యంత్రాలతో దేశంలోనే అతిపెద్ద డయాలసిస్ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేసినట్టు వివరించారు. రూ.13 కోట్లతో హైఎండ్ డీఎస్ఏ, రూ.9 కోట్లతో ఎమ్మారై, రూ.7 కోట్లతో నెక్ట్స్ జెన్ జీనోమ్ సీక్వెన్సింగ్ మెషిన్, రూ.6 కోట్లతో › 4వ పేజీలో

# బీజేపీకి రిష్తేదార్.. భ్రష్టాచార్ కాంగ్రెస్సే



- మోదీని కౌగిలించుకున్న బంధువు ఎవరు?
- నల్ల చట్టాలపై బీఆర్‌ఎస్ అలుపెరుగని పోరు
- అది రాహుల్‌కు తెలియకపోవడం సిగ్గుచేటు
- బీజేపీని ఎదుర్కొనేది ముమ్మాటికి బీఆర్‌ఎస్సే
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.4 వేల పింఛన్ ఇవ్వనోళ్లు.. ఇక్కడ ఇస్తరా? › 7
- రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కేకే, నామా, బీఆర్‌ఎస్ ఎంపీలు

*ఖమ్మం వేదికగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలపై బీఆర్‌ఎస్ తీవ్రంగా ప్రతిస్పందించింది. బీజేపీతో సంబంధం అంటగట్టేందుకు రాహుల్ ప్రయత్నించడంపై గులాబీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీకి అసలైన రిష్తేదార్ పార్టీ కాంగ్రెస్సేనని.. పార్లమెంటు సాక్షిగా మోదీని కౌగిలించుకున్న బంధువు రాహుల్ అని విమర్శించారు. సోనియా, రాహుల్‌పై నేషనల్ హెరాల్డ్ కేసును బీజేపీ అందుకే ముందుకు పోనివ్వలేదని గుర్తుచేశారు. అధికారంలోకి వస్తే పింఛన్ రూ.4వేలు ఇస్తామంటూ రాహుల్ చెప్పడంపై రాజకీయపక్షాలు, సామాజిక మాధ్యమాల్లో సెటైర్లు పేలుతున్నాయి. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వలేని కాంగ్రెస్.. తెలంగాణలో ఇస్తామనడం విడ్డూరమంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.*

### రేవంత్, ఈటల రహస్య భేటీ ఫొటోలు బయటపెట్టాలా?

- **రాహుల్ గాంధీ కాదు రిమోట్ గాంధీ**
- **మంత్రులు వేముల, పువ్వాడ ఫైర్**

› 7

### బీజేపీకి బీ-టీమ్ కాంగ్రెస్సే

- **అందుకే హుజూరాబాద్, మునుగోడులో బలహీన అభ్యర్థులను నిలబెట్టింది**
- **రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం**

› 7

### ఇచ్చిన నిధులపై చర్చిద్దామా?

- **గుజరాత్‌కు ఎంత? తెలంగాణకు ఎంత?**
- **కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సవాల్**

